RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 253 బుధవారం, సెప్టెంబర్ 30, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

నోరు అదుపుతప్పి మాట్లాడితే

మహిళలతో కొట్టిస్తాం



హైదరాబాద్: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయంలో అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రూ.60 లక్షలు విలువ చేసే చెక్కులను 111 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా నేతలకు కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నోటిని అదుపులో పెట్టుకోవాలివర్గ విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని, కొంతమంది నేతలు నోరు హద్దులో పెట్టుకోవాలని కొండా సురేఖ హితవు పలికారు. కొంతమంది నాయకులు హద్దు మీరి మాట్లాడుతున్నారని, నోరు అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తానని హెచ్చరించారు. ఒక్కో మహిళ నలు గురిని కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపా రు. ఇప్పటికైనా కొండా దంపతులను విమర్శించాలంటే నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కొండ అభిమానులను, కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శించే వారు ఇకపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతిపక్ష నేతలు నాయకులు గాలిలో కత్తులు తిప్పుతున్నారని మండిపడ్డారు. వారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం కావాలిమంత్రిగా ఉండడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలకు దూరమైన విషయం వాస్తవమేనని కొండా సురేఖ క్షేత్రస్థాయిలో పర్యటించి డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

జాతీయ రాజకీయాల్లో దుమారం

- ఉత్తర, దక్షిణ భారతదేశంపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలతో వివాదం
- తాము ద్రావిడులమని, శివభక్తులమని ఉత్తరాది ఆర్యులని, రామభక్తులని వ్యాఖ్య
- హిందువులను విడదీసేందుకే రేవంత్ మాట్లాడుతున్నారని బీజేపీ ఆరోపణ
- రాహుల్ గాంధీ ఆదేశాలతోనే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని బీజేపీ విమర్శ



హైదరాబాద్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజల మధ్య మత, రాజకీయ పరమైన గుర్తింపులపై ఆయన చేసిన విశ్లేషణ పెద్ద వివాదానికి దారితీసింది. రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది.జాతీయ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, బీజేపీ నినాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలు పదే పదే 'జై శ్రీరామ్' అని ఎందుకు అంటారని, అదే తరహాలో 'హర హర మహాదేవ్' అని ఎందుకు నినదించరని ఆయన ప్రశ్నించారు."మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం 'జై శ్రీరామ్' అంటారు. మేం 'హర హర మహాదేవ్' అంటే వారికి నచ్చదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. శివుడిని 'పేదల దేవుడు' అని, రాముడిని 'ధనవంతుల దేవుడు' అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ఎస్ఐఆర్ వివాదంపై కాంగ్రెస్ కీలక భేటీ



న్యూ ఢిల్లీ :ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు సిద్ధమవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచేం దుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిం చేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) మంగళవారం దిల్లీలో సమావేశ మైంది. ఎన్నికల సంఘం పనితీరు, ఎస్ఐఆర్ అమలు, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలపై సమావేశంలో ప్రధా నంగా చర్చిస్తున్నారు. ఈ వ్యవహారంపై దేశవ్యా ప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించడంపైనా కాంగ్రెస్ దృష్టి సారించింది. పార్టీ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరుగు తున్న ఈ భేటీకి మాజీ అధ్యక్షులు సో నియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు.ప్రధాని మోదీ రాజీనామా చేయాలి : ఖర్గేసీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగిం చాలని ఈ సమావేశంలో ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోనే భిన్నాభిప్రాయా లు వెలువడుతున్న నేపథ్యంలో సీఈసీ వ్యవహారశైలిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా సీఈసీపై ఒత్తిడి తెచ్చారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల జాబితాలు, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా వ్యవస్థ పనిచేయాలని ఖర్గే అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణలో కాంగ్రెస్ తన బాధ్యతను నిర్వర్తిస్తుందని చెప్పారు.

పల్లె పండుగ 3.0ని ఘనంగా ప్రారంభించిన

కూటమి అగ్రనేతలు



నెల్లూరు జిల్లా: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పల్లె పండుగ 3.0 పనులను ప్రారంభించారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురానికి చేరుకున్న వీరం తా.. పల్లె పండుగ కింద రూ.11,085 కోట్లతో చేపట్టనున్న గ్రామీణాభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్, మాధవ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. కూటమి అగ్రనేతలు సభా వేదికపైకి రాగానే.. కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు. తమ మెడలో వేసుకున్న కూటమి పార్టీల జెండాలను గాల్లో ఊపుతూ ఘనంగా స్వాగతించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చూసి ఆనందంతో పలువురు మహిళలు డ్యాన్సులు చేశారు.సీఎం, డిప్యూటీ సీఎం సభా వేదికపై నడిచిన సందర్భంలో పలువురు అభిమానులు తమ కుర్చీల్లో నుంచే ఫోన్లలో ఫొటోలు తీశారు. కాగా, పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా గత ప్రభుత్వంలో రోడ్లు, గ్రామాల దుస్థితిని గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధిని వివరిస్తూ అధికారులు ప్రజలకు వీడియో ప్రజెంటేషన్లు చూపించారు.

లీగల్ ఓటర్లను తొలగించడం

మరో ఓట్ చోరీ



న్యూ ఢిల్లీ :ఢిల్లీలోని బేలా ఎస్టేట్‌లో ఓటరు జాబితా నుంచి 727 మంది ఓటర్ల పేర్లను తొలగించడంపై ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఓటర్ల జాబితా నుంచి 727 మంది లీగల్ ఓటర్లను తొలగించడం మరో ఓట్ చోరీ అని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన ఒక వీడియో పోస్టు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెళ్లిపోతారని, కానీ.. ఆయన చేత ఓట్ల ను తొలగింపచేసిన వ్యవస్థ జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'యమునా నది ఒడ్డున బెల్లా ఎస్టేట్‌లో 728 నివసిస్తారు. సర్ ప్రకియ తర్వాత ఓటరు జాబితాలో ఒక్కరి పేరు మాత్రమే ఉంది. అంటే, 727 మంది ఓటర్ల పేర్లను తొలగించారు. ఆ ఓటర్లంతా కొన్ని దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు నిరుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వారు ఓటు వేశారు. 2023లో వారి ఇండ్లను కూల్చివేశారు. అయి నా కూడా వారు ఎక్కడికీ వెళ్లకుండా అక్కడే ఉంటున్నారు. వారి ఇండ్లను కూల్చేశారన్న నెపంతో ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించామని అధికారులు చెబుతున్నారు. ఇంటికి, ఓటుహక్కుకు సంబంధం ఏంటి? ఇది సర్ కాదు. ఇది ఓట్ల చోరీ' అని రాహుల్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు.ఉన్న ఒక్క అవకాశాన్నీ దొంగిలిస్తున్నారు:

నిరుద్యోగులకు సర్కార్ గుడ్‌న్యూస్

'రాజీవ్ యువ వికాసం' నవంబర్‌లో ప్రారంభం

- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నవంబర్‌లో ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
- అర్హులైన దరఖాస్తుదారులను ఎంపిక చేయాలని జిల్లాలోని కలెక్టర్ల కమిటీలను ఆదేశించారు.
- బీసీఓవర్సీస్ పథకానికి రూ. 18.40 కోట్లు మంజూరు




హైదరాబాద్:నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాస్' పథకాన్ని నవంబర్‌లో ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం కోసం ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలను ఆయన ఆదేశించారు.సోమవారం ప్రజాభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బీసీ సంక్షేమ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు చెందిన 1.3 లక్షల మంది విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌ల కింద రూ. 450 కోట్లను నేరుగా జమ చేశామని భట్టి విక్రమార్క తెలిపారు."బీసీ సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. 'కాటమయ్య రక్షణ కవచాల పథకం కింద 50,000 మందికి కిట్‌లను మంజూరు చేశాం. వీరిలో 40,000 మందికి ఇప్పటికే కిట్‌లు పంపిణీ చేయగా, మిగిలిన 10,000 మందికి త్వరలోనే అందిస్తాం. ఈ రక్షణ కిట్‌ల కోసం ప్రభుత్వం రూ.60 కోట్లు ఖర్చు చేస్తోంది. హాస్టళ్లలోని విద్యార్థులకు సంబంధించిన ఆహార, సౌందర్య సాధనాల ఖర్చులను వారి ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేయాలి – భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రిబీసీ ఓవర్సీస్ పథకానికి రూ. 18.40 కోట్లు మంజూరుబీసీ గురుకుల సొసైటీకి సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. బీసీ గురుకుల విద్యా సంస్థల కోసం శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. .

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి వివాదం. హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్:అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్ష ణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పోలీ సులతో అసభ్యంగా ప్రవర్తించారన్న పోలీ సుల వాదనకు ఆధారాలు లేవని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించింది.ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేలా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని హైకోర్టు సూచించింది. ఆ నివేదికను అసెంబ్లీ స్పీకర్ ముందు ఉం చాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు స్పీకర్ ఆదేశాల మేరకే వ్యవహరి ంచి ఉంటే.. వారిపై చర్యలు తీసుకునే అంశం స్పీకర్ పరిధిలోకి వస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.అసెంబ్లీ వ్యవహారాల్లో స్పీకర్‌కు ఉన్న అధికారాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించింది.

ఉద్యోగుల్లో సామర్థ్యాలను పెంచడమే

'మిషన్ కర్మయోగి' లక్ష్యం



విజయవాడ, సెప్టెంబర్ 29 : ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యాల పెంపు, పరిపాలనా నైపుణ్యాలను మెరుగు పరచడమే లక్ష్యంగా 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. నైపుణ్యం కలిగిన యువత మన దేశానికి బలమని తెలిపారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నింటినీ తెలు గువాళ్లే లీడ్ చేస్తున్నారని వెల్లడించారు. ఉద్యోగులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ట్రైనింగ్ అవసరమని చెప్పుకొచ్చారు. విజయ వాడలో (మంగళవారం) 'మిషన్ కర్మ యోగి' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నా రు. విజయవాడలోని అంబేద్కర్ కళావేది కలో 'మిషన్ కర్మయోగి' కార్యక్రమంపై ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వర్క్‌షాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబా బు ప్రసంగించారు.గతంలో తమ గ్రా మానికి సరైన రోడ్డు, నీటి సదుపాయం ఉండేదికాదని చెప్పుకొచ్చారు. ఆ రోజుల్లో 10 గ్రామాలకు ఒక ఫోన్ ఉండేని ప్రస్తావించారు. విద్యుత్ లేని గ్రామంలో జన్మించి విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చానని ఉద్ఘాటించారు. వచ్చే 20 ఏళ్లు భారత్‌కు చాలా ముఖ్యమని వివరించారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన అనేక మార్పులను చూశానని తెలిపారు.

తాండూర్‌లో దొంగల ముఠా అరెస్ట్..

- 8 తులాల బంగారం, లక్ష నగదు స్వాధీనం!
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీసులు



?తాండూర్, సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఒక అంతర్-స్థానిక దొంగల ముఠాను తాండూర్ పట్టణ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న ఈ పాత నేరస్థుల ఆట కట్టించి, వారి నుంచి భారీగా బంగారు ఆభరణాలు మరియు నగదును స్వాధీనం చేసుకోవడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. అనుమానాస్ప దంగా తిరుగుతూ పోలీసులకు చిక్కిన నిందితులు, తాండూర్ పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఈ నెల 13వ తేదీన భారీ చోరీ జరిగింది. ఈ కేసుపై తీవ్రంగా దృష్టి సారించిన పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం నాడు తాండూర్ బస్టాండ్ ప్రాంతంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, ముగ్గురు వ్యక్తులు అత్యంత అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారు. వారి కదలికలపై అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే అప్రమత్తమై ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. ?జైలు పరిచయమే నేర సామ్రాజ్యానికి పునాది

- పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన విస్తుపోయే నిజాలు.

ఈ ముఠాకు ప్రధాన నిందితుడైన (ఏ-1) అడుల బాబు గండీడ్ మండలం లింగంపల్లికి చెందినవాడు కాగా, ప్రస్తుతానికి ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రెండో నిందితుడు (ఏ-2) బోయిని శ్రీకాంత్ యాలాల మండలం కమాల్‌పూర్‌కు చెందినవాడు మరియు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ?మూడో నిందితుడు (ఏ-3) కె. ప్రవీణ్ తాండూర్ మార్కండేయ కాలనీకి చెందిన ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ?గతంలో వేర్వేరు కేసుల్లో జైలుకు వెళ్లిన వీరికి అక్కడే ఒకరితో ఒకరు పరిచయం ఏర్పడింది. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా వీరు తమ పాత బుద్ధిని మార్చుకోకుండా, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఒక ముఠాగా ఏర్పడ్డారు.

- విరివిగా చోరీలు.. పోలీసుల అదుపులో సొత్తు..

ముగ్గురు నిందితులు కలిసి తాండూర్ పట్టణంలోని రాజీవ్ కాలనీ, గాంధీనగర్, మిత్రనగర్ తదితర రద్దీ మరియు నివాస ప్రాంతాలను టార్గెట్ చేసుకున్నారు. ?తాళం వేసి ఉన్న ఇళ్లను రెక్కీ నిర్వహించి, రాత్రి సమయాల్లో అర్ధరాత్రి దొంగతనాలకు పాల్పడేవారు. ?పోలీసుల విచారణలో తాము చేసిన నేరాలను నిందితులు అంగీకరించారు. ?నిందితుల నుంచి సుమారు 8 తులాల బంగారంతో పాటు రూ. 1 లక్ష నగదును పోలీసులు పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.?ప్రజలకు పోలీసుల హెచ్చరికలు మరియు అభినందనలు?ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ, ప్రజలు ఎవరైనా ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, విలువైన బంగారు ఆభరణాలు, నగదును ఇళ్లలో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవా లని సూచించారు. ?రాత్రి సమయంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ?ఈ కేసును త్వరగా చేధించి నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన తాండూర్ పట్టణ సీఐ పరమేశ్వర్ గౌడ్, యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు

ఘనంగా "సేవా సంపర్క అభియాన్" - అంగన్వాడీ టీచర్ల సన్మానం



పరిగి,సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని, బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సేవా సంపర్క అభియాన్" కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను బీజేపీ నాయకులు సందర్శించారు. రుకుంపల్లి, నస్కల్-1, నస్కల్-2, ఎన్టీఆర్ నగర్, న్యామత్ నగర్, మున్నూరు వాడ, కిష్టమగుళ్ల తండా, మల్లెమోని గూడ, సుల్తాన్పూర్, బాహర్ పేట్ అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి, అక్కడ పనిచేస్తున్న టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ?సేవల గుర్తింపు: సమాజంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్యం మరియు పోషకాహార పరిరక్షణ కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిస్వార్థ కృషిని నాయకులు కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం తదితర పోషకాహార కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు అర్హులకు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. సేవా రంగంలో నిరంతరం శ్రమిస్తున్న వారిని ప్రోత్సహించడమే ఈ అభియాన్ ముఖ్య ఉద్దేశమని నాయకులు స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో సేవా సంపర్క అభియాన్ జిల్లా కో-కన్వీనర్ అనూష బాబ్జీ, పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఆంగోతు మహేందర్, మాజీ జనరల్ సెక్రటరీలు కోళ్ల నరసింహ, ఎర్రగడ్డ పల్లి రమేష్, బూత్ అధ్యక్షులు ముకుంద శ్రీనివాస్ రాంచందర్, మహిళా నాయకురాలు కావాలి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

పరిగి, సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ నెంబర్ 1 పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జాఫర్ పల్లి వెంకటయ్య జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామ సర్పంచ్ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వెంకటయ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సందర్భంగా సర్పంచ్, యువకులు మరియు అవార్డు గ్రహీత వెంకటయ్య, సర్పంచ్ మహేష్ కుమార్, యువకులు, మాట్లాడుతూ..మన గ్రామానికి చెందిన వెంకటయ్య, జిల్లాస్థాయిలో 'ఉత్తమ ఉపాధ్యాయుడు' అవార్డు సాధించడం మన అందరికీ ఎంతో గర్వకారణం. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా ఒక బాధ్యతగా, దైవ కార్యంగా భావించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడంలో ఆయన చేస్తున్న కృషి అనన్యసామాన్యం. వెంకటయ్య సార్ సాధించిన ఈ విజయం మన గ్రామ ఖ్యాతిని మరింత పెంచింది. భవిష్యత్తులో ఆయన మరిన్నితన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని మనసారా కోరుకుంటున్నమన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు జాఫర్ పల్లి వెంకటయ్య మాట్లాడుతూ..నన్ను గుర్తించి, గ్రామస్థులందరి సమక్షంలో ఇంతటి ఘనమైన సన్మానం ఏర్పాటు చేసిన సర్పంచ్ మహేష్ కుమార్ గారికి, గ్రామ పెద్దలకు, యువకులకు మరియు నా తోటి శ్రేయోభిలాసులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు కేవలం నా ఒక్కడిది కాదు; నన్ను నమ్మి బడికి పంపిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నన్ను ప్రోత్సహిస్తున్న నా సహచర ఉపాధ్యాయులు అందరిదీ. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది.



రాబోయే రోజుల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను."?ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలిపారు..

నవాబుపేటలో ఘనంగా పీఏసీఎస్ మహాజన సభ



నవాబుపేట, సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
నవాబుపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మహాజన సభ సర్వసభ్య సమావేశం మంగళవారం చాలా విజయవంతంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నరసింహులు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సహకార సంఘం సాధించిన ప్రగతి, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికలు మరియు రైతుల సంక్షేమం కోసం అమలు చేయాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, సహకార సంఘాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు కీలక తీర్మానాలు చేశారు. సంఘం కార్యకలాపాలు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించా రు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రతాప్, వెంకటేష్, శశిధర్‌రెడ్డి, రాజు, ఆంజనేయులు, సిద్ధిరామిరెడ్డి, బాలమ్మ, కృష్ణయ్య, నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, చెన్నయ్య, వివిధ గ్రామాల సర్పంచులు రవీందర్, యాదగిరి, బాలరాజు, బాలకిష్టమ్మ, రాములు, విశాలశివకుమార్, పలువురు మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల రైతు నాయకులు, పీఏసీఎస్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా వర్కర్లకు సన్మానం..



దోమ, సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం (సెప్టెంబర్ 17) సందర్భంగా చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సమాజానికి అంకితభావంతో సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మరియు ఆశా వర్కర్లను గుర్తించి, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బొంగు మల్లేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.
గ్రామస్థాయిలో అహర్నిశలు ప్రజల ఆరోగ్యం, పోషకాహారం కోసం పాటుపడుతున్న అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తల సేవలు ఎంతో వెలకట్టలేనివని ఆయన కొనియాడారు. ?కష్టకాలంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు చేస్తున్న కృషిని అభినందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్లేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ఈ మహిళా ఉద్యోగుల పాత్ర కీలకమని ఆయన తెలిపారు. ?సేవా సంకల్ప అభియాన్ ప్రముఖ్ వంకోళ్ల శ్రీశైలం మాట్లాడుతూ, సేవాభావమే ప్రాతిపదికగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలక్షే కోసమే పనిచేస్తున్నారని చెప్పారు.?ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. తమ సేవలను గుర్తించి సన్మానించడం పట్ల అంగన్వాడీ, ఆశా వర్కర్లు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు బొంగు బాలరాజ్, కుర్వ మహేందర్, బొంగు భీమయ్య తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి.

- నవాబుపేట ఎస్ఐ వాకిటి నరేందర్

నవాబుపేట, సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
నవాబుపేట మండల ప్రైవేట్ స్కూల్ బస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ఎం. యాదగిరి, ఉపాధ్యక్షుడు బాబర్ తో పాటు మొత్తం 15 మంది కార్యవర్గ సభ్యులు నవాబుపేట ఎస్ఐ వాకిటి నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ వాకిటి నరేందర్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్కూల్ బస్సుల భద్రత, విద్యార్థుల రక్షణకు సంబంధించి పలు సూచనలు చేశారు.?స్కూల్ బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి లేదా మత్తులో వాహనం నడపరాదని, అతివేగం మరియు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా వాహనాలు నడపాలని తెలిపారు. ?అదేవిధంగా, విద్యార్థులను బస్సులో ఎక్కించే సమయంలో, బస్సు నుంచి దించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ?స్కూల్ బస్సుల కండిషన్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, బ్రేకులు, టైర్లు, లైట్లు తదితర ముఖ్యమైన భాగాల్లో ఏవైనా లోపాలు గుర్తించినట్లయితే వెంటనే స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించి, బస్సులు మంచి కండిషన్‌లో ఉన్నప్పుడే నడపాలని సూచించారు.?విద్యార్థుల భద్రత విషయంలో డ్రైవర్లు, యాజమాన్యాలు మరియు బస్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఎస్ఐ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు వెంటనే డయల్ 112కు లేదా నవాబుపేట ఎస్ఐను సంప్రదించాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్ఐ వాకిటి నరేందర్ కోరారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఎస్ఐని శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం అత్యంత బాధాకరం

- హరిహరులను విభజించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి ఎక్కడిది?
- సీఎం హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి..
- దోమ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు శేరి రామిరెడ్డి



దోమ, సెప్టెంబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :

హిందూ సమాజం అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో ఆరాధించే శ్రీరాముడిని, పరమశివుడిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం తీవ్రంగా బాధాకరమని బీజేపీ దోమ మండల మాజీ అధ్యక్షులు శేరి రామిరెడ్డి మండిపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుళ్లను పేదలు--ధనికులు, ఉత్తరాది--దక్షిణాది అంటూ విభజించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ఆయన సంస్కారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా శేరి రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన మాటల్లోనే... సనాతన ధర్మంలో హరిహరులు ఒక్కటే. భక్తికి ప్రాంతం, కులం, ఆర్థిక స్థాయి, పేద-ధనిక అనే భేదాలు ఎప్పుడూ లేవు. కానీ, స్వార్థ రాజకీయాల కోసం దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగి, భక్తుల విశ్వాసాలను ముక్కలు చేయాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరి అత్యంత గర్హనీయం. హిందూ సమాజం ఆరాధించే దేవుళ్లను వివాదాల్లోకిలాగి లబ్ధి పొందాలని చూసే బదులు, రాష్ట్ర ప్రజల సమస్యలపై, ప్రజా పాలనపై దృష్టి పెట్టడం మంచిది. శ్రీరాముడు, పరమశివుడు కోట్లాది మంది హిందువులకు ఆరాధ్య దైవాలని, వారి మధ్య ప్రాంతీయ, వర్గ విభజన సృష్టించేలా మాట్లాడటం ద్వారా ముఖ్యమంత్రి కోట్లాది మంది హిందూ సమా జం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారని రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల కోసం ఏకంగా హరిహరులను సైతం విడదీయాలని చూస్తారా? దేవుళ్లను కూడా విభజించే హక్కు మీకు ఎవరిచ్చారు సీఎం గారూ?" అని ఆయన నిలదీ శారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యా ఖ్యలను వెన క్కి తీసుకుని, హిందూ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా హిందూ సంఘాలు, భక్తుల నుంచి తీవ్ర వ్యతిరేకతను, ఆందోళ నలను ఎదుర్కోవాల్సి వస్తుందని శేరి రామిరెడ్డి హెచ్చరించారు.

నిర్మల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి

- కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రశంసలు



ముధోల్ (నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 29

ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైటీసీ (రైజ) పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.నిర్మల్ ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఎనిమిది మంది ఈ నృత్య పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు.ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థినులను నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తన కార్యాలయంలో ప్రత్యేకంగాఅభినందించారు. వారికి సర్టిఫికేట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక పోటీల్లో పాల్గొని రాణించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధవి, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

కొడంగల్ లో ఇళ్లు కూల్చివేత ?

రేవంత్ రెడ్డి పై హరీష్ రావు ఫైర్













హైదరాబాద్ బ్యూరో :

కొడంగల్ బిడ్డనని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ పేద ప్రజల ఇళ్లను కూర్చడం దారుణమనిమాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండి పడ్డారు. మద్దూరులో రాత్రికి రాత్రే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లను నడిపించే హక్కు నీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఇంత కర్కశంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను కూడా గౌరవించరా? అని పేర్కొన్నారు. ఒక్కసారిగా ఇండ్లు కూల్చితే, ఏండ్ల నుండి నివాసం ఉన్నవారు ఒక్కసారిగా ఎక్కడికి వెళ్తారని అన్నారు. అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బుల్డోజర్ రాజ్ అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేదల బతుకులను రోడ్డున పడేయడమేనా మీ ప్రజా పాలన అని ఎద్దేవా చేశారు. యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గొప్పగా చెప్పుకునే భూసేకరణ చట్టం--2013 ప్రకారం బాధితులకు తక్షణం న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

సలుగుపల్లి ఆశ్రమ పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ



కొమురం భీం/ బెజ్జూరు, సెప్టెంబర్29

బెజ్జూరు మండలంలోని సలుగుపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ విద్యార్థులకు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏకరూప దుస్తులు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఐకేపీ సీసీ భద్రయ్య, ఉపాధ్యాయులు, టైలర్లు శంకర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే పునాది: జిల్లా విద్యాశాఖాధికారి



ముధోల్ (నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 29విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే అసలైన పునాది అని నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) భోజన్న పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన్వి బ్యాంకెట్ హాల్‌లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీఎస్ఎస్-పీఎంశ్రీ' ఒరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లాలోని ఎంఐఎస్, సీఎంసీలు, సీఆర్‌పీలు, పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు మరియు కేజీబీవీ ఎస్ఓలకు ఈ ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈఓ భోజన్న మాట్లాడుతూ.. సమగ్ర విద్యా విధానాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, సమన్వయకర్తలపై ఉందన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను (దివ్యాంగ పిల్లలను) గుర్తించి, వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థికి డిజిటల్, నాణ్యమైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని,పాఠశాలల ప్రగతికి అంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరులో కార్డన్ అండ్ సెర్చ్

సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాల స్వాధీనం
గుడుంబాకు దూరంగా ఉండాలని పోలీసుల అవగాహన



కొమురం భీం/ బెజ్జూరు

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా తనిఖీలు చేపట్టి సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అనంతరం కాలనీవాసులకు గుడుంబా వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గుడుంబా తయారీ, విక్రయాలు, వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'సర్' తర్వాత జరిగే తొలి ఎన్నిక! ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్‌గా 'ఖైరతాబాద్'



హైదరాబాద్ :వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఖైరతాబాద్ ఉప ఎన్నికను సెమీఫైనల్‌గా భావిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు, తమ రాజకీయ చతురతను తేల్చుకోవడానికి సిద్ధం అవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ గెలిచిన కాంగ్రెస్, ఖైరతాబాద్ లోనూ విజయం సాధించి హైదరాబాద్ నగరంలో పట్టును నిరూపించుకోవాలన్న వ్యూహంతో ఉంది.గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్‌ను గెలుచుకున్న బీఆర్ఎస్ తిరిగి ఈ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాలకు బలంగా ఓ సంకేతాన్ని పంపాలని భావిస్తోంది. తెలంగాణలో అధికారం సాధించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్న బీజేపీ ఉప ఎన్నికలో గెలిచి కేడర్‌ను ఉత్సాహపరచాలని ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత జరిగే మొదటి ఎన్నిక కావడంతో ఈ రకంగా కూడా దీనికి ఎక్కువగా ప్రాధాన్యం ఏర్పడింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు గెజిట్ నోటిఫికేషన్ వెలువడినందున త్వరలోనే ఇక్కడ ఎన్నిక ఉండొచ్చని రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నాయి.రెండో స్థానంలో దానం2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్?ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు 63,068 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి 34,666, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డికి 33,549 ఓట్లు వచ్చాయి. 28,402 ఓట్ల ఆధిక్యంతో బీఆర్?ఎస్ పార్టీ గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం దానం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి బరిలో దిగి ఓటమి చెందారు. బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి ఎంపీగా గెలుపొందగా, బీఆర్?ఎస్ అభ్యర్థి పద్మారావుకు అక్కడ మూడో స్థానం దక్కింది. కిషన్‌రెడ్డికి అత్యధికంగా 4,73,012 ఓట్లు రాగా, దానం నాగేందర్‌కు 4,23,068, పద్మారావుకు 1,29,586 ఓట్లు వచ్చాయి.లోక్‌సభ ఫలితంలో బీఆర్ఎస్ఇదే లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం బీఆర్?ఎస్? అభ్యర్థికి ఆధిక్యం రాగా, రెండో స్థానంలో కాంగ్రెస్, మూడో స్థానంలో బీజేపీలు నిలిచాయి. ఇక్కడ పద్మారావుకు 67,368 ఓట్లు, దానం నాగేందర్‌కు 45,358, కిషన్? రెడ్డికి 38,094 ఓట్లు వచ్చాయి. లోక్‌సభ ఫలితంలో బీఆర్?ఎస్ మూడో స్థానంలో నిలిచినా, ఖైరతాబాద్‌లో మాత్రం 22 వేల ఓట్ల ఆధిక్యం సాధించడం ఆ పార్టీకి అక్కడ ఉన్న పట్టుకు నిదర్శనంగా చూడవచ్చు. కానీ వచ్చేది ఉప ఎన్నిక కావడంతో అనేక అంశాలు ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అభ్యర్థులెవరో, పార్టీలు ఎటు మొగ్గుచూపుతాయోఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేయడం దాదాపు ఖరారనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన పీజేఆర్? కుమార్తె విజయారెడ్డి తదితరులు కూడా ప్రయత్నించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. బీఆర్?ఎస్ అభ్యర్థి ఎవరన్నది ఇక్కడ ప్రస్తుతం కీలకమైన అంశం కానుంది.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు ప్రయత్నిస్తుండగా, పీజేఆర్? కుమారుడు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మళ్లీ బరిలోకి దిగే అవకాశాలుండగా, ాళీగా ఉన్నట్లు శాసనసభ సెక్రటరీ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. 2023 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి నుంచి బీఆర్?ఎస్? తరఫున గెలిచిన దానం నాగేందర్ అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు మేరకు ఈ నోటిఫికేషన్ జారీ చేసినట్లు శాసనసభ సెక్రటరీ తిరుపతి తెలిపారు.

మహిళా ఎమ్మెల్యేలపై అనుచితంగా వ్యవహరించిన పోలీసులను గుర్తించండి.. డీజీపీకి హైకోర్టు ఉత్తర్వులు



హైదరాబాద్, సెప్టెంబర్ 29 :
తెలంగాణ అసెంబ్లీ దగ్గర జరిగిన ఘటనపై దాఖలైన పిటీషన్‌పై రాష్ట్ర హైకోర్టు (మంగళవారం) విచారణ చేపట్టింది. ఈ క్రమంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ఎమ్మెల్యేలపై అనుచితంగా వ్యవహరించిన పోలీసులను వెంటనే గుర్తించాలని డీజీపీని ఆదేశించింది. పోలీసులపై చర్యల నివేదికను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లని హుకుం జారీ చేసింది.స్పీకర్ ఆదేశం మేరకే పోలీసులు వ్యవహరించి ఉంటే.. అది స్పీకర్ అధికార పరిధిలోకి వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేలు పోలీసులతో అనుచితంగా వ్యవహరించినట్లు ఆధారాలు ఏమి లేవని చెప్పింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అసెంబ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్‌కు మాత్రమే చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపింది. తదుపరి విచారణను 4 వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

'ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారు'.. కాంగ్రెస్‌పై ఎంపీ ఈటల ఆగ్రహం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: 'మేమే ఓట్లని ట్యాంపరింగ్ చేస్తే మాకు 400 ఎంపీ సీట్లు వచ్చేవి.. కానీ 240 సీట్లకు మాత్రమే బీజేపీ పరిమితం అయ్యింది' అని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసి జనం ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 'సర్' అనేది కొత్తది కాదని తెలిపారు. ఈవీఎంలను తీసుకొచ్చిందే రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. వీవీ ప్యాట్‌లను తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ముక్త్ భారత్.. రాహుల్ గాంధీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. పౌరసత్వానికి ముందే సోనియా గాంధీకి ఓటు ఎలా వచ్చిందో రాహుల్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసీని వాడుకొని వారికి పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో గెలవలేక లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని, హిందువులను కించపరచడమే లక్ష్యంగా రాహుల్ పని చేస్తున్నారని విమర్శించారు. రాహుల్‌ను ప్రతిపక్ష పదవి నుంచి తొలగించాలని ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు.

డాక్టర్ భాస్కర్ కేసు.. నిమ్స్ ఉద్యోగుల ఇళ్లలో ఏసీబీ తనిఖీలు

హైదరాబాద్ :డాక్టర్ భాస్కర్ అక్రమాస్తుల కేసులో వేగవంతమైన దర్యాప్తు నిమ్స్‌లోని ఇతర ఉద్యోగుల నివాసాల్లో ఏసీబీ అధికారుల సోదాలు తాజా తనిఖీల్లో రూ.7 లక్షల నగదు స్వాధీనం హైదరాబాద్‌లోని నిమ్స్ (నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆసుపత్రి అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నూరి లక్ష్మీ భాస్కర్ అక్రమాస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఈ ఉదయం నిమ్స్‌లోని పలువురు ఉద్యోగుల ఇళ్లలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు రూ.7 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇటీవల అరెస్ట్ అయిన డాక్టర్ భాస్కర్‌కు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో, ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. గతంలో ఆయన నివాసంతో పాటు



బంధువులు, బినామీల ఇళ్లలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఏసీబీ ప్రాథమిక అంచనాల ప్రకారం, ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల పత్రాల విలువ రూ.6.13 కోట్లుగా ఉండగా, బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు, జాగ్వార్, ఆడి, టాటా నెక్సాన్ వంటి లగ్జరీ కార్లతో పాటు పలు ఫ్లాట్లు, విశాఖపట్నం సహా తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్లను గుర్తించారు.సుమారు రూ.41 లక్షల బ్యాంకు డిపాజిట్లు, రూ.12 లక్షల పోస్టాఫీస్ డిపాజిట్లు, రూ.64.55 లక్షల ప్రైవేట్, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అధికారులు కనుగొన్నారు. ఆసుపత్రి అడ్మిషన్లు, ల్యాబ్ పరికరాల కొనుగోళ్లు, కమీషన్ల రూపంలో డాక్టర్ భాస్కర్ అక్రమాలకు పాల్పడి ఈ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇతర ఉద్యోగుల ప్రమేయంపైనా అధికారులు దృష్టి సారించి విచారణ వేగవంతం చేశారు.

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి వివాదం హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్ : మహిళా ఎమ్మెల్యేలపై అసభ్య ప్రవర్తనకు ఆధారాల్లేవన్న హైకోర్టు బాధ్యులైన పోలీసులను గుర్తించాలని డీజీపీకి ఆదేశం పోలీసులపై చర్యలకు నివేదిక సిద్ధం చేయాలని సూచన నివేదికను స్పీకర్ ముందు ఉంచాలని ఆదేశం స్పీకర్ ఆదేశాలైతే చర్యలు ఆయన పరిధిలోనే ఉంటాయన్న కోర్టు అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించారన్న పోలీసుల వాదనకు ఆధారాలు లేవని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను



ఆదేశించింది. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేలా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని హైకోర్టు సూచించింది. ఆ నివేదికను అసెంబ్లీ స్పీకర్ ముందు ఉంచాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.పోలీసులు స్పీకర్ ఆదేశాల మేరకే వ్యవహరించి ఉంటే.. వారిపై చర్యలు తీసుకునే అంశం స్పీకర్ పరిధిలోకి వస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. అసెంబ్లీ వ్యవహారాల్లో స్పీకర్‌కు ఉన్న అధికారాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించింది.ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తాజాగా సవరించింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించింది.
అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా గేటు వద్ద ఈ ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పోలీసులు తమతో దురుసుగా ప్రవర్తించారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. గా కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఈ మరోసారి రాజకీయంగా చర్చనీయాంశమైంది.

ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలు



హైదరాబాద్, సెప్టెంబర్ 29: శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ), కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలను తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకోనుంది. ఇందుకోసం ఆర్మీలోని ఇంజినీరింగ్ అధికారుల సహాయాన్ని సర్కార్ కోరింది. దీనిపై స్పందించిన ఆర్మీ ప్రధాన కార్యాలయం.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లు రాష్ట్రానికి పంపించింది. డిప్యుటేషన్‌పై ముగ్గురు అధికారులను తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పర్యవేక్షణకు ఒక ఆర్మీ అధికారి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు ఇద్దరు ఆర్మీ అధికారులను తీసుకోనున్నారు..ఇటీవల ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. ఎస్ఎల్‌బీసీ సాంకేతిక సవాళ్లపై ఆర్మీ చీఫ్‌తో చర్చించారు. కల్నల్ పరీక్షిత్ మెహ్రా సేవలతో సానుకూల ఫలితాలు వస్తున్నాయని మంత్రి అన్నారు. ఈ సమావేశం అనంతరం ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ స్పందించి.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. మరోవైపు.. 44 కిలో మీటర్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 35 కిలోమీటర్ల పనులు పెట్టుకుంది. కాళేశ్వరం మూడు బ్యారేజీల పునరుద్ధరణకు శాస్త్రీయ పరీక్షలు నిర్వహించారు. మట్టి, కాంక్రీట్, పునాదుల పరీక్షలు తుది దశకు చేరాయి. ఐఐటీ బాంబే, ఏఎఫ్ఆర్‌వై ఇండియా ఆధ్వర్యంలో ఫలితాల విశ్లేషణ జరుగుతోంది. భద్రత, నాణ్యత విషయంలో రాజీ ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అట్టికా గోల్డ్‌పై ఈడీ సోదాలు.. భారీగా విదేశీ కరెన్సీ, బంగారం, వెండి సీజ్



హైదరాబాద్, సెప్టెంబర్ 29 :
అట్టికా గోల్డ్‌పై ఈడీ అధికారులు (మంగళ వారం) ఏకకాలంలో పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. 16 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నైలో రైడ్స్ చేశారు. అట్టికా గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్, అనుబంధ సంస్థల్లో ఈ సోదాలు నిర్వహించారు. దొంగతనం చేసిన బంగారాన్ని అట్టికా గోల్డ్ నిర్వాహకులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈడీ అధికారులు ఫోకస్ పెట్టారు.ఈ తనిఖీల్లో అక్రమ బంగారం ద్వారా భారీగా ఆదాయం వచ్చినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అక్రమ లావాదేవీలపై ఆరా తీశారు. ఈ సోదాల్లో భారీగా విదేశీ కరెన్సీ, బంగారం, వెండి సీజ్ చేశారు. ఆయుబ్ సహా పలువురు వ్యక్తుల నివాసాల్లో ఈ రైడ్స్ చేపట్టారు. తమ విచారణకు సహకరించకుండా కొందరు పరారైనట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ సోదాల్లో పలు ఫైళ్లను కూడా స్వాధీనం చేసుకుని ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

అధికారంలో లేకున్నా తగ్గని జోరు.. బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు

హైదరాబాద్ :ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు పెరిగిన విరా ళాలు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 16.4 కోట్లుగా నమోదు గత ఏడాదితో పోలిస్తే పెరిగిన పార్టీ ఫండ్స్ ఈసీకి సమర్పించిన నివేదికలో వెల్లడించిన బీఆర్ఎస్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారిన పరిణామం తెలం గాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ.16.4 కోట్ల విరా ళాలు అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది.



అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024- 25) పార్టీకి రూ.15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెర గడం గమనార్హం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపా రవేత్తల నుంచి భారీగా విరాళాలు అందు తాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి కీలక శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.

జనరల్ న్యూస్

అక్కడ మెడల్ సాధిస్తే ఆ ఫీలింగే వేరు.



ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్టు ప్రాతినిధ్యం, అక్కడ పతకం గెలుచుకోవడంలో ఉన్న ప్రత్యేకత గురించి భారత లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మనసులోని మాట బయటపెట్టారు. సాధారణ ద్విపక్ష సిరీస్‌లు, ప్రపంచ కప్‌లకు, ఏషియన్ గేమ్స్‌కు మధ్య తేడా ఏమిటో ఆయన వివరించారు. ఎప్పుడూ సాధారణంగా బీసీసీఐ తరఫున ఆడే క్రికెటర్లు ఇలాంటి బహుళ క్రీడా టోర్నమెంట్‌లలో నేరుగా దేశం కోసం బరిలోకి దిగుతారని తెలిపారు. మెడల్ గెలిచి పోడియంపై నిలబడే ఆ క్షణం జీవితంలో ఎప్పటికీ మరువలేని అరుదైన అనుభూతిని ఇస్తుందని బిష్ణోయ్ స్పష్టం చేశారు.రవి బిష్ణోయ్ మాట్లాడుతూ.. సాధారణ క్రికెట్ టోర్నమెంట్‌లలో ఆడినప్పటికీ, ఏషియన్ గేమ్స్ లాంటి పెద్ద వేదికలపై పతకం సాధించడం చాలా భిన్నమైన అనుభవమని చెప్పారు. ఇక్కడ సాధారణంగా ఆడే బోర్డు కోసం కాకుండా, నేరుగా దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తామని తెలిపారు. గెలిచిన తర్వాత మెడల్‌ను గలలో వేసుకుని పోడియంపై నిలబడే ఆ వెలకట్టలేని అనుభూతి మాటల్లో చెప్పలేమని పేర్కొన్నారు. క్రికెటర్లకు ఇలాంటి అరుదైన అవకాశాలు చాలా తక్కువగా వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.జపాన్‌లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన భారత జట్టు ప్రయాణ విశేషాలను బిష్ణోయ్ పంచుకున్నారు. టోక్యో నుంచి నగోయా వరకు బుల్లెట్ రైలులో ప్రయాణించడం తమకు సరికొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. కేవలం 1.13గంటల్లోనే ఏకంగా 400 కిలోమీటర్ల దూరాన్ని చుట్టేయడం అద్భుతంగా అనిపించిందని తెలిపారు. జపాన్‌కు రావడం ఇదే మొదటిసారి కావడంతో ఆ దేశ ప్రయాణ సౌకర్యాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.అఫ్గానిస్తాన్ జాతీయ జట్టుతో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. అయితే టోర్నమెంట్‌లో మెరుగైన ర్యాంకింగ్స్ కలిగి ఉండటంతో భారత జట్టు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ విషయమై రవి బిష్ణోయ్ స్పందిస్తూ, మ్యాచ్ వర్షం పాలవడం కాస్త నిరాశ కలిగించిందని చెప్పారు. రాబోయే మ్యాచ్‌లలో మైదానంలోకి దిగి తమ అద్భుతమైన ఆటతీరుతో జపాన్ ప్రేక్షకులను అలరిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.క్రికెట్ మ్యాచ్‌లు లేని సమయాలలో ఇతర క్రీడలను నేరుగా తిలకించేందుకు భారత ఆటగాళ్లు ఆసక్తిగా ఉన్నట్లు బిష్ణోయ్ వెల్లడించారు. ఏషియన్ గేమ్స్ వంటి పెద్ద వేదికలపై ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే వివిధ ఆటలను ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరుకుతుందని చెప్పారు. తాము బస చేసిన ప్రాంతానికి ఆట జరిగే వేదిక కొంత దూరంలో ఉన్నప్పటికీ, ఖాళీ సమయాల్లో ఇతర క్రీడా ఈవెంట్లను చూసేందుకు తప్పకుండా ప్రయత్నిస్తామని ఆయన వివరించారు.ఈ ఏషియన్ గేమ్స్ టోర్నమెంట్‌లో శ్రేయస్ అయ్యర్ భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్

సామాన్యులకు మరో దెబ్బ.. భారీగా పెరిగిన బియ్యం ధరలు.. కొంపముంచిన ఎల్‌నీవో.



సామాన్యులకు మరో షాక్ తగిలింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడం వల్ల రైతులు క్రాప్ హాలీడే ప్రకటిస్తున్నారు. పంటల సాగు భారీగా తగ్గిపోవడం వల్ల నిత్యావసర సరుకుల ధరలు ఆమాంతం పెరుగుతున్నాయి. గత కొద్ది నెలలుగా నిత్యావసర వస్తువుల ధరలు కొండెక్కుతున్నాయి. పాలు, షుగర్, వంట నూనె, ఉల్లిపాయల వంటి నిత్యావసర సరుకుల ధరలు గత కొంతకాలంగా ఆకాశాన్నంటుతున్నాయి. అయితే వాటితో పాటు బియ్యం ధరలు కూడా పెరుగుతున్నాయి. గత మూడు నెలల వ్యవధిలో బియ్యం ధరలు గణనీయంగా పెరిగి సామాన్యుడిపై పెనుభారాన్ని మోపుతున్నాయి. కిలో బియ్యంపై రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. ప్రస్తుతం సన్నబియ్యం ధర కిలో రూ.70 పలుకుతుండగా.. నాణ్యమైన బియ్యం కోసం రూ.80పైగా చెల్లించాల్సి వస్తోంది.ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ధరల పెరుగుదలకు కారణంగా చెప్పవచ్చు. ఎల్‌నినో ప్రభావం వల్ల తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, తమిళనాడులో వర్షాలు తక్కువగా పడతాయని వాతావరణశాఖ అధికారులు ముందే హెచ్చరించారు. ఫలితంగా వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడు లక్షల ఎకరాల మేరకు వరి సాగు విస్తీర్ణం తగ్గింది. తెలంగాణలోనూ సకాలంలో వర్షాలు లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల చాలామంది రైతులు వరి సాగుకు దూరమయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 40 శాతానికి పైగా పంటలు ఎండిపోయాయి. మహారాష్ట్రలో ఐదు లక్షల ఎకరాలకు పైగా వరి విస్తీర్ణం తగ్గింది. కావేరి బేసిన్లలో నీటి కొరత కారణంగా కర్ణాటకలో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. తుంగభద్ర పరివాహక ప్రాంతంలో 60 శాతం వరి పండే ప్రాంతాల్లో నాట్లు వేయలేకపోయారు.దేశవ్యాప్తంగా దాదాపు 397 జిల్లాల్లో వర్షాల కొరత కారణంగా ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతింది. కేంద్ర వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం.. బియ్యం ఉత్పత్తి ఐదు నుంచి ఏడు శాతం తగ్గింది. అంటే 12 మిలియన్ టన్నుల వరకు తగ్గవచ్చని అంచనా. దిగుబడి తగ్గడం వల్ల బియ్యం నిల్వలు తగ్గి మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి

వెస్టిండీస్‌పై సిక్సర్ల వర్షం.. తన రికార్డును తానే బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ



భారత క్రికెట్ రికార్డుల వీరుడు విరాట్ కోహ్లీ మైదానంలో మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆయన, తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 సిక్సర్లు బాదారు. ఈ భారీ సిక్సర్ల మోతతో కోహ్లీ తన కెరీర్‌లో వన్డే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన పాత రికార్డును తలకిందులు చేశారు. మూడేళ్ల క్రితం తాను సృష్టించిన రికార్డును అధిగమించి క్రికెట్ ప్రపంచాన్ని మరోసారి ఆశ్చర్యపరిచారు.మూడేళ్ల పాత రికార్డు బ్రేక్‌తంలో ఎన్నో చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ, హోబర్ట్ వేదికగా మలింగ బౌలింగ్‌లో చెలరేగిన మ్యాచ్‌లో గానీ, పాకిస్థాన్ పై 183 పరుగుల వీరవిహారం చేసిన మ్యాచ్‌లో గానీ ఇన్ని సిక్సర్లు బాదలేదు. కానీ తాజాగా తిరువనంతపురంలో జరిగిన మ్యాచ్‌లో కేవలం 88 బంతుల్లో 139 పరుగులు సాధించిన ఆయన ఏకంగా 9 సిక్సర్లు కొట్టారు. దీనిద్వారా ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో తాను సాధించిన అత్యధిక సిక్సర్ల రికార్డును తానే స్వయంగా బద్దలు కొట్టారు.తిరువనంతపురం ప్రత్యేక అనుబంధం తిరువనంతపురం మైదానం కోహ్లీ బ్యాటింగ్‌కు ఎంతగానో సరిపోతుందనేది ఈ గణాంకాల ద్వారా మరోసారి నిరూపితమైంది. సరిగ్గా మూడేళ్ల క్రితం అంటే 2023 సంవత్సరంలో శ్రీలంకపై ఇదే వేదికపై ఆడిన కోహ్లీ 8 సిక్సర్లు బాదారు. ఇప్పుడు అదే స్టేడియంలో వెస్టిండీస్‌పై 9 సిక్సర్లు కొట్టి తన వ్యక్తిగత రికార్డును మరింత మెరుగుపరుచుకున్నారు. అంతేకాకుండా 2013లో ఆస్ట్రేలియాపై 7 సిక్సర్లు, 2025లో రాంచీలో దక్షిణాఫ్రికాపై 7 సిక్సర్లు బాదిన రికార్డులు ఆయన పేరిట ఉన్నాయి.దూకుడు పెంచిన రన్ మెషిన్టెస్ట్ అలాగే టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్ల నుంచి వైదొందిన తర్వాత విరాట్ కోహ్లీ తన వన్డే ఆడే శైలిని పూర్తిగా మార్చుకున్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఆయన మరింత దూకుడుగా, ఆవేశపూరితంగా బ్యాటింగ్ చేస్తున్నారు. క్రీజులో కుదురుకున్న తర్వాత బౌలర్లపై విరుచుకుపడుతూ భారీ షాట్లు బాదడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దూకుడే ఆయనను వన్డేల్లో సరికొత్త శిఖరాలకు చేర్చుతోంది.అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తివెస్టిండీస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో సెంచరీ బాదడం ద్వారా విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్‌లో అద్భుతమైన మైలురాయిని తాకారు. ఈ మ్యాచ్‌తో ఆయన అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగుల ఘనతను సాధించారు. అంతేకాకుండా తన ఖాతాలో మొత్తం 86 శతకాలను చేర్చుకున్నారు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 100 సెంచరీల చారిత్రాత్మక రికార్డుకు కోహ్లీ కేవలం 14 శతకాల దూరంలో నిలిచారు.క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలుసచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును విరాట్ కోహ్లీ అందుకోగలరా అనే అంశంపై ఇప్పుడు క్రీడా వర్గాలలో తీవ్ర చర్చ జరుగుతోంది. కోహ్లీ ప్రస్తుతం ప్రదర్శిస్తున్న భీకరమైన ఫామ్ చూస్తుంటే ఆ రికార్డును బద్దలు కొట్టడం ఆయనకు పెద్ద కష్టమేమీ కాదని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. రోజురోజుకూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న రన్ మెషిన్ ఆటతీరు రాబోయే రోజుల్లో క్రికెట్ చరిత్రలో నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

మళ్లీ భారీగా పెరుగుతున్న బంగారం ధరలు.



. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందో తెలుసా..?

బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతున్నాయి.. ఇటీవల తగ్గి కాస్త ఊరటనిచ్చిన పసిడి ధరలు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులతో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నట్లు మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో గోల్డ్ రేట్లపై తీవ్ర ప్రభావం చూపుతుందని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే.. రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలు.. బుధవారం తులంపై రూ.900ల వరకు పెరిగాయి.. తాజాగా పసిడి ధరలు పెరిగాయి.. అయితే.. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా గురువారం (సెప్టెంబర్ 24) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల గోల్డ్ పై రూ.10 మేర పెరిగి ధర రూ.1,54,210 గా ఉది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధరపై రూ.10 పెరిగి.. రూ.1,41,360 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 తగ్గి.. రూ.2,49,900 గా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,54,360, 22 క్యారెట్ల ధర రూ.1,41,510 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,54,190, 22 క్యారెట్ల ధర రూ.1,41,340 ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

ఫిక్సింగ్ ఆరోపణలపై CSK సీరియస్.. కీలక నిర్ణయాలు?



భారతీయ క్రికెట్ వర్గాలలో ప్రస్తుతం మ్యాచ్ ఫిక్సింగ్ వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన సీక్రెట్ స్టింగ్ ఆపరేషన్ కారణంగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (ణూా), ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) ఫ్రాంచైజీ పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ పరిణామంతో క్రికెట్ బోర్డులతో పాటు ఫ్రాంచైజీ యాజమాన్యాలు కూడా అప్రమత్తమయ్యాయి. ఆట పవిత్రతను కాపాడేందుకు సంబంధిత వర్గాలు కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాయి.తెహల్కా స్టింగ్ ఆపరేషన్‌లో వచ్చిన సంచలన ఆరోపణల ప్రకారం.. సీఎస్కే జట్టుకు చెందిన ఒక ఆటగాడు దేశీయ క్రికెట్ మాజీ ఆటగాడికి ఇన్‌సైడ్ సమాచారాన్ని లీక్ చేస్తున్నట్లు తేలింప్రకారం.. సీఎస్కే జట్టుకు చెందిన ఒక ది. ఈ సమాచారాన్ని లండన్‌లోని బుకీలకు భారీ మొత్తానికి విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ సెప్టెంబర్ 25న జరగనున్న వార్షిక సాధారణ సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించాలని నిర్ణయించింది. అవినీతి నిరోధక కార్యకలాపాలను కఠినతరం చేయడంపై బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది.ఈ ఆరోపణల ప్రకారం.. మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే ప్లేయింగ్ 11 వివరాలు, ఇతర కీలక సమాచారాన్ని సేకరించి బుకీలకు చేరవేశారు. దీని ద్వారా సుమారు 3 కోట్ల రూపాయల వరకు చేతులు మారినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే 2026 సీజన్ కోసం ఆ ఆటగాడిని నేరుగా ఎంపిక చేయనప్పటికీ, అంతర్గత సమాచారాన్ని సేకరించే వనరుగా ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ తీవ్రమైన పరిణామాలతో సీఎస్కే మేనేజ్‌మెంట్ అంతర్గత విచారణకు కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారంఈ వివాదంలో తన పేరు వినిపించడంతో ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో సెంట్రల్ డెల్లీ కింగ్స్ తరఫున ఆడిన వంశీ బేడి స్పందించారు. మాజీ రంజీ క్రికెటర్ రచిత్ భాటియా పేర్కొన్న స్టింగ్ ఆపరేషన్‌లో తన ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఎలాంటి ఫిక్సింగ్ కార్యకలాపాలలో పాల్గొనలేదని సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చారు. గతంలో 2025 ఐపీఎల్‌లో సీఎస్కే జట్టులో భాగమైన వంశీ బేడి, తనపై వస్తున్న నిరాధార ఆరోపణలను ఖండించారు. ఈ ఉదంతంపై బీసీసీఐ, యాంటీ కరప్షన్ యూనిట్ మరింత లోతుగా విచారణ జరిపే

ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు



ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్‌జ (ఖఅశీఽ ్‌శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్‌జ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ కామీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ?

ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఞూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్‌జ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్‌జ లేదా ఖ్‌జ ఖజూఘ్‌వకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ఞూా, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

డైరెక్టర్ పూరి జగన్నాథ్ పుట్టిన రోజు స్పెషల్.



డైరెక్టర్ పూరి జగన్నాథ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో డైరెక్టర్ అన్న పదానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారాయన. ముఖ్యంగా ఆయన సినిమాల్లో హీరోలను చూపించే తీరు నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. ఈ కారణంగానే స్టార్ హీరోల దగ్గరి నుంచి యంగ్ హీరోల వరకు ఒక్కసారైనా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. బద్రి మొదలుకుని టెంపర్ వరకు పూరి కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి.ఈ కారణంగానే స్టార్ హీరోల దగ్గరి నుంచి యంగ్ హీరోల వరకు ఒక్కసారైనా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. బద్రి మొదలుకుని టెంపర్ వరకు పూరి కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి.

ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్, అమ్మానాన్నా ఓ తమిళ అమ్మాయి, పోకిరి, దేశముదురు, చిరుత, బుజ్జిగాడు, నేనింతే, గోలిమార్, బిజినెస్ మ్యాన్, ఇద్దరమ్మాయిలతో టెంపర్.. ఇలా ఎన్నో హిట్ సినిమాలు పూరి ఖాతాలో ఉన్నాయి.ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్, అమ్మానాన్నా ఓ తమిళ అమ్మాయి, పోకిరి, దేశముదురు, చిరుత, బుజ్జిగాడు, నేనింతే, గోలిమార్, బిజినెస్ మ్యాన్, ఇద్దరమ్మాయిలతో టెంపర్.. ఇలా ఎన్నో హిట్ సినిమాలు పూరి ఖాతాలో ఉన్నాయి. అయితే గత కొన్నేళ్లుగా పూరీకి సాలిడ్ హిట్ పడడం లేదు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతితో కలిసి స్లమ్ డాగ్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడీ డ్యాషింగ్ డైరెక్టర్.అయితే గత కొన్నేళ్లుగా పూరీకి సాలిడ్ హిట్ పడడం లేదు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతితో కలిసి స్లమ్ డాగ్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడీ డ్యాషింగ్ డైరెక్టర్. దిలా ఉంటే సోమవారం (సెప్టెంబర్ 28) పూరి జగన్నాథ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు.దిలా ఉంటే సోమవారం (సెప్టెంబర్ 28) పూరి జగన్నాథ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. ఇక పూరీ కూతురు పవిత్ర కూడా సోషల్ మీడియా వేదికగా తన తండ్రికి బర్త్ డే విషెస్ చెప్పింది. ఇదే క్రమంలో వివిధ సందర్భాల్లో తన తండ్రితో కలిసున్న పలు త్రో బ్యాక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.ఇక పూరీ కూతురు పవిత్ర కూడా సోషల్ మీడియా వేదికగా తన తండ్రికి బర్త్ డే విషెస్ చెప్పింది. ఇదే క్రమంలో వివిధ సందర్భాల్లో తన తండ్రితో కలిసున్న పలు త్రో బ్యాక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

ఆ హీరోయిన్ డెడికేషన్‌కి ఫిదా.. బంపర్ ఆఫర్ ఇచ్చిన త్రివిక్రమ్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో విక్టరీ వెంకటేష్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. తాజాగా ఈ సినిమాలోని ఒక ప్రత్యేక గీతం, అందులో నటి డింపుల్ హయతి చూపిన అంకితభావం ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ చిత్రంలో రూపొందించిన 'నారాయణమ్మ' అనే ఫోక్-బీట్ సాంగ్ సినిమాకి ప్రధాన హైలైట్‌గా నిలవబోతుందని తెలుస్తోంది. ఈ పాటలో డింపుల్ హయతి తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో, ఎనర్జిటిక్ స్టెప్పులతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే, ఈ పాట షూటింగ్ సమయంలో డింపుల్ పడ్డ కష్టం, ఆమె చూపిన డెడికేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది.ఈ చిత్రంలో రూపొందించిన 'నారాయణమ్మ' అనే ఫోక్-బీట్ సాంగ్ సినిమాకి ప్రధాన హైలైట్‌గా నిలవబోతుందని తెలుస్తోంది. ఈ పాటలో డింపుల్ హయతి తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో, ఎనర్జిటిక్ స్టెప్పులతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే, ఈ పాట షూటింగ్ సమయంలో డింపుల్ పడ్డ కష్టం, ఆమె చూపిన డెడికేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఏమాత్రం అలసిపోకుండా సాంగ్ పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు ఆమె రిహార్సల్స్ చేశారట. తాజాగా నారాయణమ్మ సాంగ్ రిలీజ్ వేడుకలో ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డింపుల్ హయతి పనితీరును, అంకితభావాన్ని కొనియాడారు. డింపుల్ హయతి పడిన కష్టాన్ని, ఆమె నటనపై చూపిన శ్రద్ధను చూసి మురిసిపోయిన త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారుఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఏమాత్రం అలసిపోకుండా సాంగ్ పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు ఆమె రిహార్సల్స్ చేశారట. తాజాగా నారాయణమ్మ సాంగ్ రిలీజ్ వేడుకలో ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డింపుల్ హయతి పనితీరును, అంకితభావాన్ని కొనియాడారు. డింపుల్ హయతి పడిన కష్టాన్ని, ఆమె నటనపై చూపిన శ్రద్ధను చూసి మురిసిపోయిన త్రివిక్రమ్

ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

రాయవలస సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్.. హీరోగా వస్తోన్న కార్తిక్ జయంతి..



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోంది. నూతన నటుడు కార్తిక్ జయంతి కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'రాయవలస' . ఇప్పటికే విడుదలైన టీజర్‌తో మంచి అంచనాలను పెంచేసిన ఈ చిత్ర బృందం, తాజాగా ఒక శక్తివంతమైన పోస్టర్‌ను విడుదల చేస్తూ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీని వెల్లడిస్తూ మేకర్స్ వదిలిన పోస్టర్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇందులో హీరో కార్తిక్ జయంతి చేతిలో త్రిశూలం పట్టుకుని అమ్మవారి విగ్రహం ముందు నిలబడి ఉన్న లుక్ అత్యంత పవర్‌ఫుల్‌గా, ఆధ్యాత్మిక మరియు మాస్ ఎలిమెంట్స్ కలయికగా ఉంది. ఈ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. హీరో కార్తిక్ జయంతిని కథానాయకుడిగా పరిచయం.. ఆయన తల్లి రాధిక జయంతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రేసన్ ప్రొడక్షన్స్ పతాకంపై గోపీకృష్ణ జె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.రాయలసీమ నేపథ్యంతో కూడిన వైల్డ్ అండ్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ 'రాయవలస' చిత్రాన్ని నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. డెబ్యూ హీరో అయినా కార్తిక్ మాస్ లుక్స్, పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి.ఈ చిత్రంలో శ్రీష నులు హీరోయిన్ గా నటిస్తోంది. అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్ వంటి సీనియర్ నటులతో పాటు త్రినాథ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అర్జున్ బాలా సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు లిరిక్స్ అందించగా, రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, కార్తిక్ జయంతి వంటి ప్రముఖ గాయకులు పాటలను ఆలపించారు. భావోద్వేగం, యాక్షన్, సంగీతం కలగలిపిన కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా "రాయవలస" ప్రేక్షకులను అలరించనుంది.



నయనతార పిల్లల బర్త్ డే సెలబ్రేషన్స్.

సౌతిండియన్ లేడీ సూపర్ స్టార్ నయనతార క్రేజ్, స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 40 ఏళ్లు దాటినా హీరోయిన్ గా బిజీ బిజీగా ఉంటోంది అందాల తార. వరుసగా సినిమాలు చేస్తూ కుర్ర హీరోయిన్లకు గట్టి పోటీ నిస్తోంది ఇటీవలే యశ్ నటించిన టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' సినిమాలో ఓ కీలక పాత్రలో నటించింది నయనతార. భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే ఉన్నంతలో నయనతార పాత్రకు మంచి పేరే వచ్చింది.ఇటీవలే యశ్ నటించిన టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' సినిమాలో ఓ కీలక పాత్రలో నటించింది నయనతార. భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే ఉన్నంతలో నయనతార పాత్రకు మంచి పేరే వచ్చింది. ఇక టాక్సిక్ సినిమాకు భిన్నంగా హాయ్ అనే రొమాంటిక్ లవ్ స్టోరీలో హీరోయిన్ గా నటించింది నయనతార. కెవిన్ ఇందులో హీరోగా నటించాడు. థియేటర్లలో యావరేజ్ గా నిలిచిన ఈ లవ్ స్టోరీ ఇప్పుడు ఓటీటీలో ట్రెండ్ అవుతోంది
ఇక టాక్సిక్ సినిమాకు భిన్నంగా హాయ్ అనే రొమాంటిక్ లవ్ స్టోరీలో హీరోయిన్ గా నటించింది నయనతార. కెవిన్ ఇందులో హీరోగా నటించాడు. థియేటర్లలో యావరేజ్ గా నిలిచిన ఈ లవ్ స్టోరీ ఇప్పుడు ఓటీటీలో ట్రెండ్ అవుతోంది సినిమాల సంగతి పక్కన పెడితే.. తాజాగా తన ఇద్దరు పిల్లలు ఉలగం, ఉయిర్ ల నాలుగో పుట్టిన రోజును గ్రాండ్ గా సెలబ్రేట్ చేసింది నయనతార. జంగిల్ థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ బర్త్ డే పార్టీలో ఇద్దరు పిల్లలు ఎంతో క్యూట్ గా

16 ఏళ్లకే చేదు అనుభవం.. బి గ్రేడ్ సినిమాలు.



టెలివిజన్ రంగంలో కనిపించే స్టార్‌డమ్ వెనుక ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, అవమానాలు దాగి ఉంటాయి. తెరపై ఎంతో సంతోషంగా కనిపించే నటీనటులు.. తమ కెరీర్ ప్రారంభంలో ఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొంటుంటారు. ముఖ్యంగా అవకాశాల కోసం ప్రయత్నించే సమయంలో కొందరు ఎదుర్కొనే పరిస్థితులు ఆందోళన కలిగిస్తుంటాయి. ఇలాంటి అనుభవాలను చాలామంది తారలు సంవత్సరాల తర్వాత బయటపెడుతున్నారు. తాజాగా టెలివిజన్ నటి, బిగ్ బాస్ ఫేమ్ రష్మీ దేశాయ్ తన కెరీర్ తొలినాళ్లలో ఎదురైన ఓ భయానక సంఘటనను గుర్తుచేసుకున్నారు.కేవలం 16 ఏళ్ల వయసులోనే ఓ ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. ఆ ఘటనను గుర్తుచేసుకుంటూ తాను ఎంత భయపడ్డానో వివరించారు. రష్మీ దేశాయ్ చెప్పిన వివరాల ప్రకారం.. కెరీర్ ప్రారంభంలో ఆమెను ఓ ఆడిషన్ కోసం పిలిచారు. అవకాశంపై ఆశతో అక్కడికి వెళ్లిన ఆమెకు అక్కడ ఊహించని పరిస్థితి ఎదురైంది. ఆ ప్రదేశంలో తనతో పాటు మరెవరూ లేకపోవడంతో అనుమానం కలిగిందని ఆమె తెలిపారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఓ ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. ఆ ఘటనను

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.